క్లుప్తంగా

డీఎల్‌పీఓ లక్ష్మికి సత్కారం



గోపన్నపాలెం సచివాలయంలో డీఎల్‌పీఓ లక్ష్మిని సత్కరిస్తున్న దృశ్యం

దెందులూరు : డీఎల్‌పీఓగా పదోన్నతి పొందిన దెందులూరు ఎంపీడీఓ ఏవీపీవీ లక్ష్మి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరికుమార్, ఎంపీటీసీ సభ్యులు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు అన్నారు. గురువారం గోపన్నపాలెం సచివాలయంలో దెందులూరు ఎంపీడీఓగా పని చేస్తూ పదోన్నతి పొందిన లక్ష్మిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ప్రజలకు ఉపయోగపడే పనుల ఎంపిక



మేదినరావుపాలెంలో జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరు : జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు, రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడే పనులను ఎంపిక చేశామని ఉపాధి హామీ పథకం దెందులూరు మండల ఏపీఓ దశరదరామ్‌జీ అన్నారు. గురువారం మేదినరావుపాలెంలో సర్పంచ్ మనుబోలు వెంకట కనకదుర్గరాజు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఏపీఓ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 100 రోజులు కచ్చితంగా ఉపాధి పనులు కల్పించడంతో పాటు పారదర్శకంగా పనుల కల్పన, ఉపాధి హామీ పథకం బాధ్యత అన్నారు.

ప్రజలకు మరింత చేరువలో సేవలు

పెదవేగి: ప్రజలకు మరింత చేరువలో ఉత్తమ సేవలందించడానికి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని పెదవేగి ఎంపీడీఓ జి.రాజీమనోజ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగనన్నకు చెబుదాం, స్పందన, పంచాయతీ డెవలప్మెంట్ ఇండెక్స్, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయడం, ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పూర్తిచేయడం, గడపగడపకి మన ప్రభుత్వం కింద మంజూరైన పనుల పురోగతి గురించి ఎంపీడీఓ సమీక్షించారు. కార్యక్రమంలో ఏఓ జాన్సన్ పాల్గొన్నారు.

చురుగ్గా భూముల సరిహద్దుల గుర్తింపు

- తుదిదశకు రీసర్వే
- మండలంలో 42,752 ఎకరాల భూమి

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ మండలం కాట్లంపూడిలో ఓ రైతు పేరిట 80 సెంట్లు భూమి ఉంది. అధికారులు గ్రామంలో భూముల రీసర్వే చేపట్టగా, క్షేత్రస్థాయిలో సదరు రైతుకు నాలుగు సెంట్లు తగ్గింది. రైతు దరఖాస్తు మేరకు అధికారులు సరిహద్దుల రైతులకు నోటీసులిచ్చారు. వారి సమక్షంలో నాలుగు సెంట్ల భూమిని గుర్తించి సదరు రైతు పేరిట రికార్డుల్లో నమోదు చేశారు. మరోపక్క 15 ఏళ్ల క్రితం నలుగురు అన్నదమ్ములు తండ్రి భూమి పంచుకుని, రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కాని వారికి ఎవరు భూములు ఎక్కడున్నాయో తెలియనిస్థితి. సరిహద్దులు గుర్తించలేక మల్లగుల్లాలు పడ్డారు. రీసర్వేలో భాగంగా అధికారులు వారి పత్రాలు పరిశీలించి, భూమి సరిహద్దులు గుర్తించి, అప్పగించారు. ఇలాంటి అనేక సమస్యలకు ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో పరిష్కారమవుతున్నాయి. దీంతో ఏలూరు మండల గ్రామాల్లో సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. గతంలో గ్రామాల్లో పంటకాలువలు, బండ్లదారి, భూమి సరిహద్దులపై రైతులు ఘర్షణ పడేవారు. పాతకాలం విధానాల వల్ల అధికారులు సైతం సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేక పోయేవారు. ఇప్పుడా పరిస్థితి మారింది. ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి భూముల రీసర్వే చేపట్టడం వల్ల ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతోంది. పక్కా సరిహద్దులతో రికార్డుల్లో నమోదు చేసుకొనే పరిస్థితి నెలకొంది.



చొదిమెళ్లలో సరిహద్దులను గుర్తిస్తున్న సర్వేయర్ సిబ్బంది

15 గ్రామాలు.. 170 చదరపు కిలోమీటర్లు

అధికారులు ఏలూరు మండల గ్రామాల్లో చేపట్టిన భూముల రీసర్వే కొలిక్కి వచ్చింది. మండలంలో 15 గ్రామాల విస్తీర్ణం 170 చదరపు కిలోమీటర్లుగా లెక్క తేలింది. ఇందులో 42,752 ఎకరాల భూమి ఉన్నట్టు అధికారులు గుర్తించారు. గ్రామ కంఠం, పంటకాలువ, బండ్లదారి, చెరువులు తదితర ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టారు. ఆరు నెలల కిందట మొదట సర్వే ఆఫ్ ఇండియా అనుమతి పొందిన సంస్థలతో చేపట్టిన డ్రోన్ సర్వే విజయవంతంగా పూర్తి చేశారు. గ్రామానికి ఒక యూనిట్‌గా తీసుకుని డ్రోన్ ఎగరేసి జియో ట్యాగింగ్ ద్వారా భూమి మొత్తం వివరాలు సేకరించారు. ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్ (ఓఆర్‌ఐ మ్యాప్) రూపొందించి కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి, సచివాలయాల్లో అందుబాటులో ఉంచారు.



గ్రామాల్లో సిద్ధంగా ఉన్న సర్వే రాళ్లు



చొదిమెళ్లలో పామాయిల్ తోట రైతు పత్రాలు పరిశీలిస్తున్న తహసీల్దార్ సోమశేఖర్ (ఫైల్)

సరిహద్దు రాళ్లు సిద్ధం

క్షేత్రస్థాయిలో సరిహద్దుల గుర్తింపు పూర్తయిన తర్వాత రాళ్లు పాతేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రాళ్లు సైతం సరఫరా చేసింది. ప్రస్తుతం కాట్లంపూడి, మల్కాపురం తోపాటు 13 గ్రామాల్లో సచివాలయ సర్వేయర్లు, రైతుల సమక్షంలో సరిహద్దులు గుర్తిస్తున్నారు. తర్వాత ప్రభుత్వం రాళ్లు పాతే కార్యక్రమం ఘనంగా నిర్వహించనుంది. రాళ్లు పాతడం పూర్తి కాగానే ప్రభుత్వం ప్రతి రైతుకూ ఒక యూనిక్ నెంబర్ కేటాయించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సచివాలయాల ద్వారా చేపడుతుందని అధికారులు చెబుతున్నారు.

సరిహద్దులు గుర్తిస్తున్నాం

ప్రభుత్వం డ్రోన్ ద్వారా చేపట్టిన భూముల రీసర్వే పూర్తయింది. ఇప్పుడు క్షేత్రస్థాయిలో సరిహద్దుల గుర్తింపు చేపట్టాం. రైతుల నుంచి డాక్యుమెంట్లు తీసుకుని, వారి సమక్షంలోనే సరిహద్దులు గుర్తిస్తున్నాం. ఈ ప్రక్రియ పూర్తికాగానే సర్వే రాళ్లు వేస్తాం. ఈ మొత్తం ప్రక్రియ పూర్తయితే, భవిష్యత్తులో 99 శాతం భూ సమస్యలు ఉండవు. కొలతలు, విస్తీర్ణం, భూమి అమ్మకాలు, కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతాయి.

– ఈ శ్రీనివాసరావు, తహసీల్దార్, ఏలూరు రూరల్

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ సభ్యుడిగా తంబి



కాకర్ల తంబి (మధ్యలో)

ఏలూరు రూరల్: ఏలూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ సభ్యుడిగా ఏలూరు మండలం జాలిపూడి ఎంపీటీసీ కాకర్ల తంబిని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా శుక్రవారం ఏలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, కోటేశ్వరదుర్గాపురం వైఎస్సార్ సీపీ నాయకుడు వగ్రీ నారాయణ తదితరులు ఆయన్ని అభినందించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సహకారంతో ఎస్సీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తంబి తెలిపారు.

గిరిజనుల విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు కృషి

బుట్టాయగూడెం: కొండరెడ్డి గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఎం సూర్యతేజ అన్నారు. బుట్టాయగూడెం మండలంలోని అటవీప్రాంతంలోని మారుమూల ప్రాంతమైన గోగుమిల్లి గ్రామాన్ని బుధవారం సాయంత్రం ఆయన సందర్శించారు. గ్రామస్తులతో సమావేశమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పోలీస్ ఆయుధాలపై అవగాహన





పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని ఏలూరు పరేడ్ గ్రౌండ్స్‌లో పోలీస్ ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్) నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థినులకు పోలీస్ వ్యవస్థలో వినియోగించే ఆయుధాలపై ఎస్పీ మేరీ ప్రశాంతి అవగాహన కల్పించారు. నేర దర్యాప్తుపై చైతన్యవంతులను చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ ప్రజాసేవకు అంకితం అవుతున్నారని, నేరగాళ్లను పట్టుకోవటంలో పోలీసుల కృషిని వివరించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్ / ఏలూరు

‘గడపగడపకు’ వినతులను పరిష్కరించాలి

ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, అలసత్వం ప్రదర్శిస్తే సహించబోనని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అధికారులను హెచ్చరించారు. ఏలూరు నగరంలోని 38, 34 డివిజన్లలోని సచివాలయం పరిధిలో ఇటీవల నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై గురవారం ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు శ్రద్ధ వహించాలని నాని ఆదేశించారు. ఏదైనా సాంకేతిక లోపంతో పథకాలకు దూరమైతే వాటిని పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ రెండు డివిజన్లకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు రూపొందించిన ప్రతిపాదనలు ఆమోదించామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు యర్రంశెట్టి సుమన్, నాయకులు తోట అప్పారావు, తోట శివ, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, సచివాలయ ఉద్యోగులు, నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, తదితరులు ఉన్నారు.





సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో డిప్యూటీ మేయర్లు, కమిషనర్, పార్టీ నేతలు, హాజరైన అధికారులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	27
డీ.తిరుమల ఏలురు బీహెచ్‌ఈఎల్	22.15	27
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	37
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	25

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	12
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	01
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	00
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	05
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	04
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	13
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	28
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	98512	00
ఏలూరు బీహెచ్‌ఈఎల్	22.30	98506	00
ఏలూరు -తిరుపతి	16.00	4830	33

28న జంగారెడ్డిగూడెంలో భారీ బహిరంగ సభ

జంగారెడ్డిగూడెం: చింతలపూడి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నాటికి 200వ రోజుకు చేరుకుంటున్న నేపథ్యంలో జంగారెడ్డిగూడెం పట్టణంలో నిర్వహించే భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పిలుపునిచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 28వ తేదీ శనివారం సాయంత్రం 3 గంటలకు గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి గుడి నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ ప్రారంభమై స్థానిక గంగానమ్మ గుడి వద్ద వైఎస్సార్ విగ్రహం వరకు కొనసాగుతుందని చెప్పారు. అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తామని, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్ అచ్చిరాజు, జిల్లా యూత్ అధ్యక్షులు పడమటి గిరిబాబు గౌడ్, నాయకులు బత్తిన చిన్న, వందపు వెంకటేశ్వరరావు, పట్టణ, మండల సచివాలయాల కన్వీనర్లు చనమాల శ్రీనివాస్, గురజాల పార్థసారధి, కౌన్సిలర్‌లు, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

జెడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదవేగి: ప్రజల ఆరోగ్య పరిరక్షణ జగనన్న ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ అన్నారు. మండలంలోని కొండలరావుపాలెం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ పాలడుగు సత్యవతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏపీ ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, ఎంపీపీ తాతా రమ్య పాల్గొన్నారు. జెడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా రాష్ట్రంలో అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి పూర్తి స్థాయి ఆరోగ్యాన్ని అందించాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని తెలిపారు. ఎంపీపీ తాతా రమ్య మాట్లాడుతూ ఒక్క రుపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం పేదల ముంగిటకు తీసుకువచ్చిన సీఎంకే దక్కిందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు, మండలస్థాయి అధికారులను జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ సన్మానించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ విజయబాబు, విజయరాయి సొసైటీ చైర్మన్ పాలడుగు పెదబాబు, అధికారులు పాల్గొన్నారు.



పెదవేగి: మహిళలకు ఆరోగ్య పరీక్షల కిట్లు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

పెదపాడులో..

పెదపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి తెలిపారు. గురువారం పెదపాడు మండలంలోని కొత్తూరు గ్రామంలో జగగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్యసేవలు అందిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం వారికి పలు సూచనలు చేసారు. ఓపీ రిజిస్ట్రేషన్ చేస్తున్న విధానం, ఆరోగ్యపరీక్షలు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడిమి పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, డిప్యూటీ సీఈఓ ఎస్.నిర్మలజ్యోతి, ఎంఈఓలు సబ్బితి నర్సింహమూర్తి, డీవీ రమణ వెటర్నరీ డాక్టరు సంధ్య నాయకులు కడిమి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: పేదలకు వచ్చే పెద్ద జబ్బులకు సైతం జగనన్న సురక్ష వైద్య శిబిరాలు దోహదపడుతున్నాయని జెడ్పీటీసీ సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి అన్నారు. గురువారం కై కరంలో జగన్నన సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి మాట్లాడుతూ శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో డాక్టర్లు జ్యోతి కృష్ణ, కాంతికిరణ్, వర్మ వైద్య సేవలను అందించారు. ఈ శిబిరంలో 514 మంది చికిత్స పొందారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పుప్పాల గోపి, తహసీల్దార్ వెంకటరమణ, ఈఓపీఆర్‌డీ షంషుద్దీన్, డీటీ బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
		అరటి కాయ (1)	07–10
టమాటాలు	26	చిక్కుడు కాయలు	90
వంకాయలు (గులాబీ)	20	చామదుంపలు	40
వంకాయలు (కాంతులు)	28	ములక్కాడలు	05–10
వంకాయలు (తెలుపు)	24	కంద	50
బెండకాయలు	16	బీట్‌రూట్	40
పచ్చిమిర్చి	48	కీరా దోస	44
కాకర కాయలు	22– 28	ఫ్రెంచ్‌బీన్స్	100
బీరకాయలు	24	అల్లం	130
క్యాబేజీ	24	కొత్తిమీర (కట్ట)	28
క్యారెట్	54	పాలకూర	10
దొండకాయలు	18	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	48	గోంగూర	06
గోరుచిక్కుడు	28	పుదీనా	05
దోసకాయలు	20– 24	క్యాప్సికమ్	76
ఆనబకాయ (1)	15– 20	చిలకడదుంప	30
పొట్లకాయ(1)	20	నిమ్మకాయలు (డజను)	--

ఆర్‌బీకేల వద్ద ఈ-క్రాప్ జాబితా ప్రదర్శన

భీమడోలు: మండలంలో సార్వా సీజన్‌లోని పంట నమోదు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో అర్హుల జాబితాలను రైతు భరోసా కేంద్రాల్లో గురువారం ప్రదర్శించారు. మండలంలోని 17 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 13436 ఏకరాల్లోని వరి పంటను 4852 మంది రైతులు సాగు చేస్తున్నారు. ఆర్‌బీకేల్లో వారి జాబితాలను ప్రదర్శించారు. ఈ నెల 27, 28 తేదీల్లో సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహిస్తారు. ఈనెల 29 వరకూ అర్హులైన వారి పేర్ల నమోదు కాకుండా ఉంటే తమ అభ్యంతరాలు తెలియజేయాలని ఏఓ ఎస్‌పీవీ ఉషారాణి కోరారు. పంట రకాలు, పంట విస్తీర్ణం, జలాధారంలో ఎలాంటి వ్యత్యాసాలు ఉన్నా తెలియజేయాలని రైతులకు సూచించారు. అభ్యంతరాలను పరిష్కరించి నవంబర్ 1న తుది జాబితాను ఆర్‌బీకేల వద్ద ప్రదర్శిస్తారన్నారు.

దెందులూరులో..

దెందులూరు: మండలంలో అన్ని గ్రామాల్లో ఈ–క్రాప్ నమోదు జాబితా ప్రదర్శించామని దెందులూరు మండల వ్యవసాయ శాఖాధికారి గద్దె రమేష్‌బాబు అన్నారు. గురువారం సోమవరప్పాడు గ్రామంలో టాంటాం వేయించి రైతులకు జాబితా విషయం తెలియజేశారు. చల్లపల్లి, సోమవరప్పాడు, ఉప్పుగూడెం రైతులు సోమవరప్పాడులోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి పంట నమోదు రైతుల జాబితాను సరిచూసుకోవాలని ఆయన కోరారు.



భీమడోలు : ఆర్‌బీకే వద్ద రైతుల జాబితాను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి ఎస్‌పీవీ ఉషారాణి

ఉంగుటూరులో..

ఉంగుటూరు: ఈ–పంట నమోదు జాబితాను స్థానిక సచివాలయంలో గురువారం సర్పంచ్ బండారు సింధు ప్రదర్శించారు. ఈ జాబితా పారదర్శకంగా తయారైందని, ఇందులో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వెంటనే తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారి బాలిన వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సందకరాంబాబు, ఎంపీడీఓ ప్రేమాన్విత, తల్లాప్రగడ శివరామ్ పాల్గొన్నారు.